## శ్రీసిటీని సందర్శించిన శ్రీలంక డిప్యూటీ హైకమిషనర్

### శ్రీసిటీ తరహాలో శ్రీలంకలో పారిశ్రామికవాడ ఏర్పాటుకు ఆహ్వానం

**విశాలాంధ్ర- సత్యవేడు:** చెన్నైలోని శ్రీలంక డిప్యూటీ హైకమిషనర్ డాక్టర్ డి.వెంకటేశ్వరన్ బుధవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి,పారిశ్రామిక ప్రగతి, ప్రత్యేకతలు, శ్రీలంకతో శ్రీసిటీ వ్యాపార అనుబంధం తదితర అంశాల గురించి వివరించారు.శ్రీసిటీ మౌళిక సదుపాయాలు,వ్యాపారానుకూలవాతావరణాన్ని వెంకటేశ్వరన్ ప్రశంసించారు. మేక్ ఇన్ ఇండియా తరహాలో మేక్ ఇన్ శ్రీలంక అభివృద్ధికితమ ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నఆయన, శ్రీలంకలో పెట్టుబడిఅవకాశాలు, ఇతర ప్రయోజనాలను వివరించారు. ఏండ్ల తరబడి భారత్ తో తమకున్న బలమైన అనుబంధాన్ని ప్రస్తావించిన ఆయన, ఇరుదేశాల వ్యాపార బంధం మరింత పటిష్టం చేయడానికి పరస్పర సహకారం అవసరమన్నారు. శ్రీలంకలో శ్రీసిటీ మోడల్ ఇండస్ట్రియల్ సిటీని ఏర్పాటు చేయాలంటూశ్రీసిటీ ఎండీ కి ఆహ్వానం పలికారు.శ్రీసిటీ సందర్శనకు విచ్చేసినందుకు శ్రీలంక డిప్యూటీ హైకమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపిన రవీంద్ర సన్నారెడ్డి, శ్రీసిటీ గురించి తెలుసుకోవడానికి శ్రద్ధ చూపడం తాము గౌరవప్రదంగా భావిస్తున్నాము అన్నారు. ఈ పర్యటన ఫలితంగా ఇరు దేశాల వ్యాపార బంధం మరింత పటిష్టమవుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.తమ పర్యటనలో భాగంగా శ్రీలంక డిప్యూటీ హైకమిషనర్ బృందం శ్రీసిటీ పరిసరాలను తిలకించడంతో పాటు ఇక్కడ ఏర్పాటైన శ్రీలంక దేశానికి చెందిన ఎవెర్టన్ టీ పరిశ్రమను సందర్శించారు.

### మార్చి 17 నుంచి మెడికల్ ఉపకరణాల ట్రేడ్ ఫెయిర్ మెడీకాల్ ఎక్స్ పో

**విశాలాంధ్ర- తిరుపతి :** మెడ్ ఎక్స్పర్ట్ బిజినెస్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించే అతిపెద్ద బీ2బీ మెడికల్ ఉపకరణాల ట్రేడ్ ఫెయిర్ అయిన మెడీకాల్ మార్చి 17 నుండి 19 వరకు హైదరాబాద్ లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో జరగనుందని మెడీకాల్ వ్యవస్థాపకులు ఎస్ మణివణ్ణన్ అన్నారు. ఈ మెడీకాల్ 32వ ఎడిషన్ సర్జికల్ కాటన్ నుండి అధునాతన ఇమేజింగ్ పరికరాలు, శస్త్రచికిత్సా ఉపకరణాల వరకు ఆసుపత్రిలోని అన్ని అవసరాలపై దృష్టి పెడుతుందన్నారు. మెడీకాల్ వారు షోస్టాపర్ అయిన ఒక ఇంటరాక్టివ్ బ్రెయిన్ స్టార్మ్ కూడా నిర్వహిస్తున్నారన్నారు. మెడీకాల్ లో, వైద్యం నిర్వహణ కలిసి మేధోపరంగా ఉత్తేజపరిచే సెమినార్లు, వర్క్ వర్క్ షాప్ లు, అన్కాన్ఫరెన్స్ లు, ఆసుపత్రులని నడపడంలోని వ్యాపార అంశాలపై పరిజ్ఞానాన్ని పొందడానికి, వ్యాప్తి చేయడానికి మెడికల్ ఫ్రైటర్నిటీ కోసం ఓపెన్ డిస్కషన్ సెషన్లని అందిస్తుందన్నారు. మెడీకాల్ బ్రెయిన్ట్రెర్మ్ లోని ఇంటరాక్టివ్ హెల్త్ కేర్ ఇంటెలిజెంట్సియా క్లుప్తంగా జ్ఞానాన్ని అందిస్తుందన్నారు.

### అరిగిలవారిపల్లెలో చెవిరెడ్డి పెళ్లి కానుక పంపిణీ

**విశాలాంధ్ర -చంద్రగిరి:** చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ అరిగిలవారిపల్లె గ్రామంలో చంద్రగిరి శాసన సభ్యులు, ప్రభుత్వ విప్, డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పెళ్ళికానుకను స్థానిక నాయకులచేత అంద జేశారు. అరిగిలవారిపల్లె గ్రామంలోని ఆవుల మునిస్వామి,గంగ దంపతుల కుమారుడైన మునేంద్ర ,ప్రియదర్శిని లకు పెళ్లి నిశ్చయించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు యంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అందజేస్తున్న పెళ్లి కానుకను అరిగిలవారిపల్లెలో బుధవారం వరుడు కుటుంబ సభ్యులకు అందజేశారు.యంఎల్ఏ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన సొంత నిధులతో నియోజకవర్గంలో పెళ్ళికానుకను అందజేస్తున్నారు. అందులో వధూ వరులకు తాళిబొట్టు,పట్టు వస్త్రములు,వెండి మెట్లు,పసుపు కుంకుమ, భాషికాలు, శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదం అందజేశారు.ఈకార్యక్రమంలో వైఎస్ యంపిపి, బొజ్జా వెంకటరత్నం,వైఎస్సార్ సిపి నాయకులు పానేటి చెంగల్రాయులు, మాజీ సర్పంచ్ కసాగోపాల్,నాగభూషణం,డి.మునేంద్ర,యంఎల్ఏ కార్యాలయం నుంచి లోకేష్ రెడ్డి,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా చూడాలి:ఎంపిపి

**విశాలాంధ్ర-పెద్దపంజాణి :** రానున్న వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని త్రాగునిటీ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి అన్ని ఎంపీపీ రెడ్డప్ప తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేసవి కాలం ప్రారంభ కావడంతో అధికారులు గ్రామాల్లో పర్యటించి ఎక్కడ త్రాగు నీటి సమస్యలు గుర్తించి ముందస్తు చర్యలు చెప్పటాలని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా త్రాగునీరు సమస్య వున్నది అన్ని తన దృష్టికి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కావున కార్యదర్శులు విధిగా త్రాగు నీరు సమస్యపై ప్రత్యేక దృష్టి సరించాలని ఆయన తెలిపారు.

### కోగిలేరు సమీపంలో ఏనుగుల దాడులు

## వరి, పుచ్చకాయ పంటల ధ్వంసం

**విశాలాంధ్ర -పెద్దపంజాణి :** మండలంలోని కోగిలేరు గ్రామపంచాయతీ పరిధిలోని కోగిలేరు, పొట్టగానిపల్లె సమీపంలో గల వ్యవసాయ పొలాలలో మంగళవారం రాత్రి ఏనుగుల గుంపు స్వైర విహారం చేయడంతో పలు పంటలు ధ్వంసమయ్యాయి. అర్ధరాత్రి కోగిలేరు అటవీ ప్రాంతం నుండి ఏనుగుల గుంపు వ్యవసాయ పొలాల మీదుగా దాడులు చేసుకుంటూ పొట్టగానిపల్లె సమీపంలోని వ్యవసాయ పొలాలకు వెళ్లి అక్కడ పంటలను ధ్వంసం చేస్తుండడంతో గ్రామస్తులు గుర్తించి డబ్బులు కొట్టడంతో ఏనుగుల గుంపు అటవీ ప్రాంతం వైపు వెళ్లిపోయినట్లు రైతులు తెలిపారు. అప్పటికే కోగిలేరులోని వెంకటరెడ్డికి చెందిన కర్బూజా, గల్లా మనికి చెందిన వరి అలాగే పొట్టగానిపల్లెలోని శంకరప్పకు చెందిన పుచ్చకాయ, నాగేష్ కు చెందిన వరి, నాదముని కు చెందిన వరి పంటలను ఏనుగులు ధ్వంసం చేశాయి. దీంతో సుమారు నాలుగు లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం విషయం తెలుసుకున్న వీఆర్వో సుధాకర్, సచివాలయ సెరికల్చర్ అసిస్టెంట్ నరేష్ ఏనుగుల దాడిలో రైతులను నష్టపోయిన పంటలను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదికలు సమర్పించనున్నట్లు తెలిపారు.

#### ఈ నెల 13 న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

## రెండు సార్లు ఇవ్వనున్న శిక్షణలో సందేహాలు నివృత్తి చేసుకోవాలి: కలెక్టర్

**విశాలాంధ్ర -తిరుపతి :** ఈ నెల 13 న జరగనున్న ఎం.ఎల్.సి ఎన్నికల పోలింగ్ లో పి.ఓ.లకే కీలక బాధ్యతలు ఉంటాయని పి.ఓ. హ్యాండ్ బుక్ ను చదివి అర్థం చేసుకొని శిక్షణా సమయంలో సందేహాలను నివృత్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం స్థానిక శ్రీ పద్మావతీ మహిళా విశ్వ విద్యాలయ ధ్రుతి ఆడిటోరియంలో పోలింగ్ ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఇచ్చిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కె.వెంకటరమణా రెడ్డి పాల్గొని ఎన్నికల విధులలో నిర్వహించాల్సిన అంశాలపై సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 13 న ప్రకాశం నెల్లూరు- చిత్తూరు ఎం.ఎల్.సి. ఎన్నికలకు సంబంధించి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాలకు పోలింగ్ జరగనున్నదని, పోలింగ్ సమయం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించాలని అన్నారు. పి.ఓ.లకు , ఎ.పి.ఓ.లకు నేటి శిక్షణతో పాటు మరో శిక్షణ ఈ నెల 9 న నిర్వహించనున్నామని అందులో ప్రధానంగా బ్యాలెట్ బాక్సులను ఎలా ఓపెన్ చేయడం, పోలింగ్ ముగింపు తర్వాత సీల్ వేయడం వంటివి పవర్ పాయింట్ ప్రజంటేషన్ అనంతరం డమ్మీ మాడల్ బ్యాలెట్ బాక్సుల వాడకం విధానం స్వయంగా ప్రతి ఒక్కరు చూసి నేర్చుకోవాలని అన్నారు. పోలింగ్ ముందు రోజు ఈ నెల 12 న జిల్లాలోని ప్రతి రెవెన్యూ డివిజన్ కేంద్రంలో పోలింగ్ సామగ్రి పంపిణీ వుంటుందని, సూచించిన సమయానికి ఆలస్యం లేకుండా చేరుకోవాల్సి వుటుందని అన్నారు. పి.ఓ.లు పోలింగ్ సామగ్రిని చెక్ లిస్టు మేరకు సరిచూసుకుని, ప్రధానంగా బ్యాలెట్ బాక్సు లు, ఓటర్ జాబితా సదరు పోలింగ్ కేంద్రానికి సరిపోయే విధంగా సరిచూసుకుని, కేటాయించిన రూట్ బస్సులలో సాయంత్రం లోపు చేరుకోవాలని అన్నారు. ప్రతి మండలంలో 2 నుండి 6 వరకు పోలింగ్ కేంద్రాలు ఉంటాయని , పోలింగ్ కేంద్రాల్లో వసతులు పరిశీలించి ఏదైనా అవసరమనిపిస్తే స్థానిక తహసిల్దార్ సహాయం తీసుకోవాలని, 100 మీటర్ల మార్కింగ్ ఏర్పాటు చూసుకోవాలని పోలింగ్ రోజు ఇతరులు ఎవ్వరు ఆ పరిధిలో లేకుండా చూడాలని అన్నారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల కల్లా పోలింగ్ కేంద్రం లో వసతులు, ఏజంట్ల పాసులు పంపిణీ, సీటింగ్ ఏర్పాట్లు పూర్తి కావాలని 8 గంటలకు పోలింగ్ ప్రారంభం అయ్యేలా చూడాలని అన్నారు. పోలింగ్ బూత్ లో ఓటు వేసే ప్రక్రియ ఎవరికీ కనబడకుండా క్యాబిన్ ఏర్పాటు ఉండాలని, వెబ్ కెమెరాలు కూడా ఆ విధంగా అమర్చాల్సి ఉంటుందని అన్నారు. అనివార్య కారణాల వల్ల పి.ఓ. హాజరు కాలేకున్నా ఎ.పి.ఓ. నే పి.ఓ. గా వ్యవహరిస్తారని సహాయకులుగా ఓ.పి.ఓ. లు ఇద్దరు ఉంటారని అన్నారు. పోలింగ్ స్లిప్పు, ఎన్నికల కమీషన్ సూచించిన ఏదేని గుర్తింపు కార్డు కలిగిన ఓటర్ కు బ్యాలెట్ అందించేటప్పుడు సరైన విధంగా బ్యాలెట్ మీరే మొదట నిలువు మడత, ఆపిదప అడ్డంగా మడతతో అందించి, ఓటరు పెన్నుతో అంకెలు వ్రాసిన అనంతరం బ్యాలెట్ ను అదే విధంగా మడత పెట్టి బ్యాలెట్ బాక్సులో వేయాలని సూచించాలని, ఎవరైనా బ్యాలెట్ ను బయటకు తీసుకుని వెళితే అక్కడే ఉన్న ఎస్.హెచ్.ఓ. కు డిక్లరేషన్ అందించి పి.ఓ. కేసు నమోదు చేయించాలని అన్నారు. పోలింగ్ ముగింపు అనంతరం ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులను సీల్ చేసి సంతకాలు తీసుకుని డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ స్ట్రాంగ్ రూమ్ కు చేర్చాల్సి ఉంటుందని, పోలింగ్ ప్రక్రియ లో ఎప్పటికప్పుడు నింపిన పి.ఓ. డైరీ, ఇతర ప్రొఫార్మాలను పూరించి అందించాల్సి ఉంటుందని అన్నారు. చిన్న పొరపాటుకు కూడా తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ జరగాలని అన్నారు. అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ మరియు జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, జి.ఎం.ఎస్.ఎస్. స్పెషల్ డిప్యూటి కలెక్టర్ కోదండరామిరెడ్డి , తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్ డి ఓ లు కనకనరసా రెడ్డి, రామారావు పోలింగ్ ప్రక్రియ ,అనుసరించాల్సిన విధానం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి, పిఓ., ఎపిఒ లకు డమ్మీ బ్యాలెట్ పేపర్, డమ్మీ బ్యాలెట్ బాక్సుల వాడకం పై శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో నగరపాలక కమిషనర్ అనుపమ అంజలి, డిప్యూటి కమిషనర్ చంద్రమౌలీశ్వర రెడ్డి, తహసిల్దార్లు మరియు ఎఇఆర్ఓలు వెంకటరమణ, జరీన, విధులు కేటాయించిన పిఓలు, ఎపిలు , తహసిల్దార్లు, ఎంపిడిఓలు ఎన్నికల డిటి లు జీవన్ , రామచంద్ర, జానీ సిబ్బంది పాల్గొన్నారు.

## అరుణాచలమే కాదు...పుష్పగిరి కూడా గిరిప్రదక్షిణ

**విశాలాంధ్ర - చెన్నూరు :** దక్షిణ కాశీగా పేరొందిన చరిత్ర కలిగి ప్రసిద్దిగాంచిన పుష్పగిరి పుణ్యక్షేత్రం వైయస్ఆర్ కడప జిల్లా, వల్లూరు మండలంలో ఉంది. బుధవారం ఉదయం 7.45 నిమిషములకు పుష్పగిరి గిరి ప్రదక్షిణ అత్యంత వైభవోపేతంగా వేలాది మంది భక్తుల నడుమ గిరి (కొండ)కి పూజలు చేసి గిరి ప్రదక్షిణను శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థాన పీఠాధీశ్వరులు శ్రీ శ్రీ శ్రీ విద్యా శంకరభారతి స్వామి చేత గిరి (కొండ)కి పూజలు చేసి అనంతరం గిరిప్రదక్షిణను ప్రారంభించారు. ఈ పూజ కార్యక్రమాలలో కమలాపురం శాసనసభ్యులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. దాతల సహకారంతో ఎంతో గొప్పగా కార్యక్రమాన్ని నిర్వహించారని దాతలకు ధన్యవాదాలు తెలిపారు. గిరి ప్రదక్షిణకు వచ్చిన భక్తులు కూడా ఏర్పాట్లు బాగా చేశారని నిర్వాహకులను మెచ్చుకుంటున్నారు. అలాగే ప్రతి పౌర్ణమి రోజున కూడా గిరిప్రదక్షిణ జరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన పుష్పగిరి కడప నుంచి 16 కి.మీ. దూరంలో ఉంది. ఆదిశంకరులు పూజించిన చంద్రమౌళీశ్వర లింగం ఇక్కడ ఉంది. ఇక్కడ విద్యారణ్యస్వామి శ్రీచక్రాన్ని ప్రతిష్ఠించారు. ఈ క్షేత్రం కొండ మీద ఉంది. క్రింద పుష్పగిరి గ్రామం ఉంది. గ్రామానికి, క్షేత్రానికి మధ్య పెన్నా నది ప్రవహిస్తుంది. శైవులకూ, వైష్ణవులకూ కూడా పుష్పగిరి ప్రముఖ పుణ్య క్షేత్రం. వైష్ణవులు దీనిని 'మధ్య అహోబిలం' అనీ, శైవులు దీనిని 'మధ్య కైలాసం' అనీ అంటారు. ఆంధ్ర ప్రదేశ్లో ఇదొక్కటే శంకరాచార్య మఠం.ఈ గ్రామాన్ని గురించి తెలుగులో తొలి యాత్రాచరిత్రగా చెప్పబడే కాశీయాత్ర చరిత్రలో ప్రస్తావనలున్నాయి. గ్రంథకర్త ఏనుగుల వీరాస్వామయ్య తన కాశీయాత్రలో ఈ గ్రామంలో 1830 సంవత్సరాంతంలో విడిది చేశారు. ఆ సమయంలో తాను గమనించి గ్రామవిశేషాలను గ్రంథంలో చేర్చుకున్నారు. గ్రంథంలో ఆయన పుష్పగిరి గురించి వ్రాశారు.ఈ ప్రాంతంలో కాంపల్లె అనే గ్రామం ఉండేది. గరుత్మంతుడు అమృతభాండాన్ని తీసుకుని వస్తున్నాడు. ఇంద్రుడు అడ్డగించాడు. ఇరువురికీ పోరాటం జరిగింది. ఆ సమయంలో అమృతభాండం నుంచి కొన్ని చుక్కలు కాంపల్లె సమీపంలోని కోనేటిలో పడ్డాయి. నాటి నుంచి ఆ కోనేటిలో మునిగే వారికి యౌవనం లభించేది, అమరత్వమూ సిద్ధించేది. యముడు దేవతలు భయపడి త్రిలోకాధిపతులను ఆశ్రయించారు. శివుడు వాయుదేవుణ్ణి ఆజ్ఞాపించాడు. వాయువు కైలాస పర్వతం నుంచి ఒక ముక్కను తెచ్చి ఖాళీగా మడుగు ఆ కోనేటిలో వేశాడు. అది కోనేటిలో పుష్పం వలె తేలింది. వాయునందనుడు కొండముక్కను గట్టిగా నొక్కాడు అప్పటికి ఆ కొండ భాగం సరిగా నిలవకపోగా అటు ఇటు ఊగుతూ ఉంది శివకేశవులు ఇద్దరు ఆ కొండపై చిరు వైపున నిలిచి సమాన బరువు పెట్టడంతో కొండ నిలిచింది ఆనాటి నుండి అదే పుష్పగిరి అయింది. పుష్పగిరి సమీపంలో పాపఘ్ని, కుముద్వతి, వల్కల, మాండవి నదులు పెన్నలో కలుస్తాయి. అందుకే పుష్పగిరిని పంచనదీక్షేత్రమంటారు. పుష్పగిరి శిల్పకళాసంపదకు పేరు. ఆలయం బయటి గోడలపైన ఉండే శిల్పాలు చూడముచ్చటగా ఉంటాయి. అక్కడ ఏనుగుల వరసలు, గుఱ్ఱాల మీద వీరుల విన్యాసాలు రమ్యంగా ఉన్నాయి. భారత రామాయణాల్లోని ముఖ్య ఘట్టాలు చిత్రీకరించబడ్డాయి. కిరాతార్జున గాథ చిత్రించబడింది. శివ స్వరూపుడైన వైద్యనాదేశ్వరుడు, విష్ణు స్వరూపుడైన చెన్నకేశవస్వామి నిలయమైన పుష్పగిరి హరిహర క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. అద్భుత శిల్ప సౌందర్యంతో అపురూప కట్టడాలతో ఈ క్షేత్రం అలరారుతోంది. పరీక్షిత్తు వంశాన్ని నిర్వీర్యం చెయడానికి జనమేజయుడు చేసిన సర్పయాగ పాప పరిహారార్థం శుక మహర్షి ఆదేశం పై పుష్పగిరి కొండ పై ఈ ఆలయమును నిర్మించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తుంది. చోళులు, పల్లవులు, కృష్ణదేవరాయలు ఆ తర్వాతి కాలంలో ఆలయాన్ని అభివృద్ధి చేశారని చరిత్ర ద్వారా తెలుస్తుంది. కొండ మీద ఒకే ఆవరణంలో చెన్నకేశవాలయం, సంతాన మల్లేశ్వరాలయం ఉన్నాయి. ఈ ఆవరణంలోనే ఉమా మహేశ్వర, రాజ్యలక్ష్మి, రుద్రపాద, యోగాంజనేయ, సాక్షిమల్లేశ్వర స్వామి ఆలయాలను దర్శించుకోవచ్చు. పుష్పగిరిలోనే

#### నందలూరు లో శంకర్ దాదా ఎంబిబిఎస్లు

## ప్రభుత్వ అనుమతులు లేకుండా ల్యాబ్ టెక్నీషియన్ల పేరుతో డాక్టర్ల అవతారం

**విశాలాంధ్ర-నందలూరు ::** శంకర్ దాదా ఎంబిబిఎస్ ను సినిమాలోనే చూసి ఉంటాం కానీ ఎటువంటి విద్య అర్హత లేకున్నా ప్రజలకు వైద్యాన్ని అందిస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న మంది నకిలీ వైద్యుల బండారం బట్టబయలైంది. వివరాల్లోకి వెళితే ఆర్ఎంపి డాక్టర్లు కేవలం ప్రథమ చికిత్సను మాత్రమే అందజేయాల్సి వుండగా మండలంలో ల్యాబ్ టెక్నీషియన్లు కూడా డాక్టర్ల అవతారమెత్తి వైద్యాన్ని అందిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇకపోతే ఎంబిబిఎస్లు చదివి ప్రభుత్వంచే అనుమతులు పొంది ప్రాక్టీస్ చేస్తున్న డాక్టర్లు ప్రైవేటు ఆసుపత్రులు నడుపుతూ వేల రూపాయలను రోగుల నుండి గుంజుకుంటున్నారు. అవసరం లేకున్నా యాంటీబయోటిక్లు, సెలైన్లు, అధిక మందులతో నిరోధక శక్తి లేకుండా చేయడమే కాకుండా మందులతోనే జీవితమన్నట్లు రోగులకు వైద్యం అందిస్తున్నారు. ప్రాణాలను అరచేతులలో పెట్టుకొని వైద్యులనే దైవంగా భావిస్తున్న రోగులకు రోగం నయమవ్వక పోవడమే కాకుండా రాబడే లక్ష్యంగా వుంటున్న ప్రైవేటు ఆసుపత్రుల తీరు పట్ల ప్రజలు అప్పులపాలవుతున్నారు. చిన్న జ్వరమొచ్చినా అధిక డోసులు వుండే యాంటిబయోటిక్లను యివ్వడమే కాకుండా సెలైన్లను ఎక్కిస్తూ అందులో రకరకాల మందులను కలుపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఆసుపత్రులతో పాటు మందుల షాపు, ల్యాబ్లు నిర్వహిస్తూ వుండడమే కాకుండా రోగులకు యిస్తున్న మందులు ఏవి అనేవి రోగులకు తెలియకుండా ఆసుపత్రులను నిర్వహిస్తున్నారు. రోగులకు యిచ్చే మందుల ప్రిస్క్రిప్షన్ గాని, వేటివేటికి ఎంత చెల్లిస్తున్నారనే బిల్లులు గాని ఏవీ లేకుండానే, చిన్న జ్వరానికే వేల రూపాయలు దండుకుంటూ ప్రజలను ఆసుపత్రుల నిర్వాహకులు మోసం చేస్తున్నారు. మండల ప్రజల ఫిర్యాదులతో జిల్లా డిప్యూటి డిఎంహెచ్వో చెన్నక్రిష్ణ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యాధికారులు పలు ప్రైవేటు ఆసుపత్రులలో బుధవారం తనిఖీలను నిర్వహించగా, ఈ తనిఖీలలో విస్తుపోయిన నిజాలు బయటపడడంతో ఆశ్చర్యకరమవడం ఆయన వశమైంది. ల్యాబ్ టెక్నీషియన్ పేరుతో అనుమతులు పొంది మందులను విక్రయిస్తూ ప్రజలకు వైద్యం అందజేస్తున్నారని, ఒక చిన్నపాటి జ్వరమొచ్చినా అధిక డోసులతో యాంటిబయాటిక్లను, మందులను రోగులకు యిస్తూ రోగుల జేబులను ఖాళీ చేసి సొమ్ము చేసుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తపరిచారు. బ్యాన్ అయిన మందులను రోగులకు యిస్తూ వుండడంతో రోగుల ప్రాణాలతో చెలగాటం ఎలా ఆడతారని ప్రశ్నించారు. అనుమతులు లేకుండా మందులను విక్రయించడమే కాకుండా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులలో నిర్వహించే పెద్ద పెద్ద డాక్టర్లము తామే అంటూ రోగులకు చికిత్సను అందజేస్తూ, అవసరం లేకున్నా సెలైన్లు ఎక్కించడంతో వెంటనే పలు ఆసుపత్రులకు నోటీసులను అందజేయాలని మండల వైద్యాధికారులను ఆదేశించడం జరిగింది. తనిఖీల సమాచారం తెలియగానే కొన్ని సంవత్సరాల నుండి నడుపుతూ ఎటువంటి అనుమతులు లేని డాక్టర్ కనిపించకపోవడంతో రోగులు, ప్రజలు ఆశ్చర్యకితులయ్యారు. మరొక ఆసుపత్రి నందు అధిక డోసులున్న మందులు, యాంటిబయోటిక్లు బ్యాన్ అయిన మందులను రోగులకు యివ్వడం గమనించి సంబంధిత వైద్యుడిపై ఆగ్రహం వ్యక్తపరుస్తూ ఆసుపత్రిని సీజ్ చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్ అనుమతులతో కొందరు డాక్టర్లమంటూ చెలామని అవుతున్నారని, ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా మందులను విక్రయిస్తున్నారని, కొంతమంది ఎంబిబిఎస్ డాక్టర్లు అవసరం లేకున్నా అధిక డోసు గల యాంటిబయోటిక్లను వాడుతూ అనవసర మందులను రోగులకు యిస్తున్నారని, వీరిపై వెంటనే నోటీసులు యిచ్చి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. మరి కొద్ది రోజులలో మిగతా ఆసుపత్రులను తనిఖీ చేస్తామన్నారు. అదేవిధంగా రోగులు ఆసుపత్రులకు వెళ్లినపుడు డాక్టరు యిచ్చే మందుల ప్రిస్క్రిప్షన్లను తీసుకోవాలని, మందులకు, వైద్యానికి చెల్లిస్తున్న డబ్బుకు తప్పకుండా రసీదులు తీసుకొవాలని అన్నారు. ప్రిస్క్రిప్షన్లు, బిల్లులు ఇవ్వకుండా వైద్యం చేస్తున్న ఆసుపత్రులపై మండల వైద్యాధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల నందు ఎటువంటి ఖర్చు లేకుండా ప్రభుత్వం మందులను, వైద్యులను ఏర్పాటు చేసి వైద్యం అందజేస్తున్నారన్నారు. ప్రజలు ఎటువంటి అపోహలకు పోకుండా ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం చేయించుకోవడానికి ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సృజన, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరిపోగు వెంకటేశ్వరరావు మాదిగ

**విశాలాంధ్ర-నెల్లూరు:** విజయవాడ స్మృతి వనంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పక్కనే డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు తెలుగు రాష్ట్రాల చైర్మన్ పేరిపోగు వెంకటేశ్వరరావు మాదిగ డిమాండ్ చేశారు.నెల్లూరు నగరంలోని అంబేద్కర్ భవన్లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాదిగల పట్ల వివక్ష చూపుతోందని ఆయన విమర్శించారు.ఇటీవల జరిగిన శాసన మండలి స్థానాలకు సంబంధించి నాలుగు స్థానాలు మాలలకు ఇస్తే రెండు స్థానాలు మాత్రమే మాదిగలుకి ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు .డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి సంబంధించి విజయవాడ గాంధీనగర్ లోని ఐలాపురం కన్వర్షన్ సెంటర్లో దళిత గిరిజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని మార్చి 24న పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బయ్య మాదిగ మాట్లాడుతూ నెల్లూరు చిత్తూరు జిల్లాలకు సంబంధించి మాదిగలకు సంబంధించి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించలేదన్నారు.మాదిగలందరూ సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో బద్దెపూడి వెంకట్రావు, ఆనందరావు, ఇంద్లచిరంజీవి, పలిగేల రమణయ్య, జలాది శ్రీనివాసులు, సల్మాన్, తాడిపర్తి రఘు పాల్గొన్నారు.

### వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యామ్ ప్రసాద్ రెడ్డిని గెలిపించండి

**విశాలాంధ్ర - రేణిగుంట :** వైకాపా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యామ్ ప్రసాద్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించా లంటూ వైయస్సార్ పార్టీ రేణిగుంట మండల ఇంచార్జ్ బియ్యపు పవిత్ర రెడ్డి పట్టభద్రు లను కోరారు. బుధవారం రేణిగుంట బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులు, సచివాలయాల ఉద్యోగులు మొదటి ప్రాధాన్యత ఓటు వైయస్సార్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాం ప్రసాద్ రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బియ్యపు పవిత్ర రెడ్డి మాట్లాడుతూ అభ్యర్థి శ్యామ్ ప్రసాద్ రెడ్డి ఉపాధ్యాయులకు, సచివాలయ ఉద్యోగులకు ఎల్లప్పుడు అండగా ఉండి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేసి తూర్పు రాయలసీమ పట్టభద్రుల శాసన మండలి సభ్యులుగా మన ముందుకు పంపారని మనమందరం మొదటి ప్రాధాన్యత ఓటు శ్యాం ప్రసాద్ రెడ్డికి వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కలపాటి హరి ప్రసాద్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, రేణిగుంట సర్పంచ్ నగేష్, వైస్ ఎంపీపీ సుజాత, వైకాపా నాయకులు జువ్వల దయాకర్ రెడ్డి, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

### ఎర్రచందనం దుంగలు స్వాధీనం : ఒక స్మగ్లర్ అరెస్టు

**విశాలాంధ్ర -తిరుపతి :** తలకోన అటవీ ప్రాంతంలో పాపనాశం ఫారెస్టు బీట్ పరిధిలో బుధవారం 10ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకోవడంతో పాటు ఒక స్మగ్లర్ ను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్సు ఎస్పీ కే.చక్రవర్తి ఆదేశాల మేరకు డీఎస్పీ మురళీధర్ అధ్వర్యంలో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన టీమ్ మంగళవారం నుంచి కూంబింగ్ చేపట్టింది. ఆర్ఎస్ఐ లింగాధర్ బృందం తిరుమల నుంచి తలకోన మీదుగా కూంబింగ్ చేపట్టింది. పాపనాశం ఫారెస్టు బీట్ పరిధిలో గుంజన సెక్షన్ వద్ద బుధవారం తెల్లవారు జామున కొంత మంది దుంగలను మోసుకుని వెళుతూ తారసపడ్డారు. వారిని హెచ్చరించి చుట్టు ముట్టే ప్రయత్నం చేయగా, దుంగలు పడేసి చీకట్లో పారిపోయారు. టాస్క్ ఫోర్సు సిబ్బంది వారిని వెంబడించడంతో ఒక స్మగ్లర్ దొరికాడు. అతను తమిళనాడు తిరువన్నామలై జిల్లా జమునామత్తూరు ప్రాంతానికి చెందిన సురేష్(27)గా గుర్తించారు. దుంగలతో పాటు స్మగ్లర్ ను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తీసుకుని వచ్చి, కేసు నమోదు చేశారు. ఎస్ఐ మోహన్ నాయక్ దర్యాప్తు చేస్తున్నారు.

### రేపు టీటీడీ డయల్ యువర్ఈవో

**విశాలాంధ్ర - తిరుపతి :** తిరుమలలో ప్రతినెలా మొదటి వారంలో జరిగే డయల్ యువర్ ఈవోకార్యక్రమం మార్చి 3వ తేదీ శుక్రవారం ఉదయం 9 నుండి 10 గంటల మధ్య అన్నమయ్య భవనంలో జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలు, సూచనలను టిటిడిఈవోఏవి.ధర్మారెడ్డి కి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు 0877-2263261 అనే నెంబర్ కు సంప్రదించవచ్చును.

### సిపిఐ నాయకులు తులసి రాజన్ చలపతిలు అరెస్ట్

**విశాలాంధ్ర -రేణిగుంట:** సిపిఐ జిల్లా నాయకుడు తులసిరాజు సిపిఐ మండల కార్యదర్శి జెవి చలపతిలను రేణిగుంట అర్బన్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. రాష్ట్రంలోని టిడ్కో ఇళ్ల సమస్య సాధించుకునేందుకు చేస్తున్న పోరాటంలో భాగంగా అమరావతిలో చేపడుతున్న కార్యక్రమానికి పాల్గొనేందుకు జే వి చలపతి తులసిరాజునులు బయలుదేరుతుండగా రేణిగుంట అర్బన్ పోలీసులు అరెస్టు చేశారు.

### విద్యార్థులు సైన్స్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**- ఎస్.కె.యూనివర్సిటీ ప్రొఫెసర్ గాంధీ వెంకటరెడ్డి**

**విశాలాంధ్ర-చౌడేపల్లె :** సమాజంలో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులు వైజ్ఞానిక శాస్త్రంపై పట్టు సాధించాలని మదనపల్లె పట్టణ నివాసి,ఎస్కే యూనివర్సిటీ ప్రొఫెసర్ గాంధీ వెంకటరెడ్డి పేర్కొన్నారు.బుధవారం ఆయనను మండలంలోని ఏ.కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చౌడేపల్లె ఎంఈఓ కేశవరెడ్డి మరియు హెచ్ఎం వేణు,ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ గాంధీ వెంకటరెడ్డి మాట్లాడుతూ మూడు నమ్మకాలు కంటే సైన్స్ గొప్పదని పిల్లలకు తెలియజేశారు.అదేవిధంగా విజ్ఞానరంగంలో విద్యార్థులు నోబెల్ బహుమతి గ్రహీత సర్ సి.వి.రామన్ ను ఆదర్శంగా తీసుకొని కొత్త పరిశోధనలపై దృష్టి సారించాలన్నారు.హైస్కూల్ హెచ్ఎం వేణుగోపాల్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ కేశవరెడ్డి,చౌడేపల్లి అంబేద్కర్ భవన్ వ్యవస్థాపక అధ్యక్షులు బ్యాంకు రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

### సిద్ధమైన ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితాలు

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు::** శ్రీ పొట్టి శ్రీరాములునెల్లూరు జిల్లాలోపట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎం.ఎల్.సి ఎన్నికల ఓటర్ల తుది జాబితా సిద్ధమైంది. జాబితా పట్టభద్రుల నియోజకవర్గానికి 6 జిల్లాల పరిధిలో 320 పోలింగ్ స్టేషన్లు.మొత్తం ఓటర్లు 3,81,181 ఇందులో పురుషులు- 2,45,866మహిళలు-1,35,284,ఇతరులు-31. ఉపాధ్యాయుల నియోజకవర్గానికి 6 జిల్లాలో పరిధిలో 175 పోలింగ్ స్టేషన్లుమొత్తం ఓటర్లు 27,694 ఇందులో పురుషులు-16,825 మహిళలు-10,869 ఉండగా ఇందులో పట్టభద్రుల సంబంధించి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా లో 79 పోలింగ్ స్టేషన్ల పరిధిలో మొత్తం ఓటర్లు1,07,635 ఇందులో 68,423 పురుషులు, 39,205 మంది మహిళలు7మంది ఇతరులుగాఉన్నారుఅలాగే.నెల్లూరు-ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎంఎల్సి ఓటర్లకు సంబందించిశ్రీ పొట్టి శ్రీరాములునెల్లూరుజిల్లా లో 39 పోలింగ్ స్టేషన్ల పరిధిలో మొత్తం ఓటర్లు: 8,165 ఇందులో 4,915 పురుషులు 3,250 మంది మహిళలుఉన్నారు.

### నెల్లూరు జిల్లాలో 95 సమస్యాత్మక కేంద్రాలు::

నెల్లూరు జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మొత్తం 1,15,800 మంది ఓటర్లు ఉండగావారిలో పట్టభద్రుల ఎన్నికకు 1,07,635 మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి సంబంధించి 8,165 మంది ఓటర్లు ఉన్నారు.95 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారు.1,332 మంది పోలీసు,904 మందిఎన్నికలసిబ్బందిని నియమించారు.

# విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

## నారా లోకేష్ యువ గళం పాదయాత్రనుజయప్రదం చేయండి

### రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఆసూరి బాలాజీ

**విశాలాంధ్ర - పుంగనూరు:** ప్రజా సమస్యలు తెలుసుకునే లక్ష్యంగా నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ తీరు వలన ఇబ్బంది పడిన బాధితులకు భరోసా లక్ష్యంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ్వాగలం పాదయాత్ర ఈనెల మూడు నాలుగు తేదీలలో పుంగనూరు నియోజకవర్గంలో జరుగునని ఈ పాదయాత్రను పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలో ఉన్న యువత నిరుద్యోగులు అందరూ తరలివచ్చి జయప్రదం చేయాలని కోరడం జరిగింది నారా లోకేష్ పాదయాత్రలో ప్రతి ఒక్కరు అడుగులో అడుగు వేస్తూ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉన్నదన్నారు.

## యువగళం బహిరంగ సభాస్థలి పరిశీలన

**విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు:** పులిచెర్ల మండలంలో ఈనెల 3,4 తేదీలలో జరుగు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర ఏర్పాట్లు బహిరంగ సభాస్థలి ని బుధవారం పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పరిశీలించారు. ఎల్లంకి వారి పల్లెలో నిర్వహించే బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం రూట్ మ్యాప్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రకు పెద్ద ఎత్తున తరలిరావాలని సమన్వయంతో విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామనాథం నాయుడు,రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ముల్లంగి వెంకటరమణ, పులిచెర్ల , రొంపిచర్ల టిడిపి మండల అధ్యక్షులు కృష్ణమూర్తి నాయుడు, ఉయ్యాల రమణ, నాయకులు సోమల సురేష్, సుబ్బారెడ్డి , ధనుంజయ నాయుడు,బండ్ల రమేష్ ,మురళి నాయుడు, కుమార్ రెడ్డి, ఇనాయ్ తుల్లా, లోకేష్, నజీర్ ,గోపి నాయుడు, వెంకటరమణ నాయుడు, అన్నా స్వామి, చంగల్రాయ నాయుడు, రవి మునీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్‌కు మొదటి ప్రాధాన్యత ఒకటిపై ఓటు వేయండి

**విశాలాంధ్ర-కార్వేటి నగరం :** ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థిగా డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు ఒకటి నెంబర్ పై ఓటు వేసి మొదటి ప్రాధాన్యతను ఓటు వేయాలని జీడి నెల్లూరు. టిడిపి ఇన్చార్జ్ చిట్టిబాబు నాయుడు కోరారు ఆరువేట్టు నగరంలో బుధవారం మండపంలో వీధిలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి కి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈయన వెంట మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, టిడిపి నాయకులు నాగేశ్వర రాజు, రవి యాదవ్, రవికుమార్, రాధాకృష్ణయాదవ్, తిరుమల నాథ్, జగన్నాథం, దాము, మోహన్, బీగాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో మైనార్టీ సభను విజయవంతం చేయాలి

### టిడిపి మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా మహమ్మద్ ముస్తక్ అహ్మద్

**విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:** పులిచెర్ల మండలంలో ఈనెల 4న జరుగు యువ గళం పాదయాత్రను విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు మౌలానా మహమ్మద్ ముస్తక్ అహ్మద్ కోరారు. పులిచెర్ల మండలం కల్లూరు లో మంగళవారం ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్రపాదయాత్ర రాష్ట్రానికి కీలక మలుపు కానున్నదని అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు. కల్లూరు లో నిర్వహించే మైనార్టీ సదస్సుకు అధిక సంఖ్యలో తరలిరావాలని అన్నారు. అనంతరం టిడిపి మైనార్టీ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూర్ భాషా, బారేషావల్లి, సర్దార్, అల్తాఫ్, ఇమ్రాన్, మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నూనె, సబ్బులు పంపిణీ

**విశాలాంధ్ర -చిత్తూరు :** నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం కొబ్బరి నూనె, సబ్బులు పంపిణీ చేశారు. నగర కమిషనర్ జె అరుణ ఆదేశాల మేరకు ఎంహెచ్వో డా.లోకేష్, మెప్మా సీఎంఎం గోపి పర్యవేక్షణలో ప్రజారోగ్య విభాగంలో విధులు నిర్వహిస్తున్న 510 కార్మికులకు 2022-23 సంవత్సరానికి సంబంధించి ఒక్కొక్కరికి 4.2లీటర్ల కొబ్బరి నూనె, 10 సబ్బులు అందించారు. కార్మికులకు నూనె, సబ్బులు తదితర వస్తువులను అందించడానికి పలుసార్లు టెండర్లు పిలిచినా స్పందన లేకపోవడంతో నగర కమిషనర్ డా. జె అరుణ జగనన్న మార్ట్ ద్వారా వస్తువులను కార్మికుల అందించడానికి చర్యలు తీసుకున్నారు. కార్మికుల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణ కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ వివరించారు. త్వరలోనే చెప్పులు పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.

## గంగాధర నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌గా కె దేవదాసు

**విశాలాంధ్ర - కార్వేటినగరం :** నేడు స్థానిక ఎంపీపీ ఎస్ గంగమాంబపురం నందు జరిగిన డివిజనల్ సమావేశం నందు జడ్పీహెచ్ఎస్ గంగమాంబపురం నందు హిందీ ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న కె దేవదాసు ని గంగాధర్ నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గా ఎన్నుకోవడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంగరాజు దొరస్వామి మాట్లాడుతూ ఈనెల ఐదు ఆరో తేదీలలో నెల్లూరు నందు జరుగు ఆపస్ రాష్ట్ర మహాసభలను ఉపాధ్యాయ లోకం తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గౌరవాధ్యక్షులు మేకల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన జరుగు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బలపరిచిన ఉపాధ్యాయ అభ్యర్థి కుట్టుపోయిన బ్రహ్మానందం కి మరియు పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి సన్నారెడ్డి దయాకర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కరణం గిరిబాబు జిల్లా క్రీడా కన్వీనం చెన్నకేశవరెడ్డి కార్వేటినగరం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శేఖర్, పి చెన్నకేశవ వెదురుకుప్పం మండల అధ్యక్షులు అశోక్ కార్యకర్తలు ఎం భాస్కర్, ఢిల్లీ బాబు, బాలకృష్ణ ఎన్ శ్రీరాములు, గుణశేఖర్ సుప్రసన్న పుష్పలత, గీత తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్‌లో పొరపాట్లకు తావివ్వరాదు -నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాలి: కలెక్టర్

**విశాలాంధ్ర - చిత్తూరు:**ప్రకాశం నెల్లూరు చిత్తూరు పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ లో పి ఓ లు, ఏపిఓల పాత్ర కీలకమని, పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహనను కల్పించేందుకు శిక్షణా తరగతులను నిర్వహించడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ పేర్కొన్నారు. ఈ నెల 13 న ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులుగా నియామకం కాబడ్డ వారికి ఎన్నికల నిర్వహణకు సంబంధించి శిక్షణా తరగతులు బుధవారం పివికెఎన్ డిగ్రీ కళాశాలలో ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణా తరగతులను జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ తో కలసి తరగతుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నెల్లూరు-ప్రకాశం-చిత్తూరు పట్టభద్రుల, ఉపాధ్యాయులు నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు మార్చి 13 న జరగ నున్నాయని,పోలింగ్ ఉదయం. 8 గంటల నుంచి నుం సాయంత్రం 4 వరకు కొనసాగుతుందని,పి ఓ లు,ఏ పి ఓ లు ఎన్నికల నిర్వహణ ను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎటువంటి పొర పాట్లకు తావు లేకుండా పోలింగ్ నిర్వహణ పై పూర్తి అవగాహనను పెంపొందించేందుకు శిక్షణా తరగతులను ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ఈ తరగతులలో పూర్తి అవగాహనను పెంపొందించుకొని పకడ్బందీగా పోలింగ్ ను నిర్వహించేందుకు సన్నద్ధం కావాల న్నారు.నేడు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులతో పాటు మరో మారు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం ప్రిసైడింగ్ అధికారులకు ఇచ్చిన హ్యాండ్ బుక్ లోని అంశాలను క్షుణ్ణంగా అర్థం చేసుకుని అవగాహన పెంచుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణ రోజున బ్యాలెట్ బాక్స్ ల నిర్వహణ, బ్యాలెట్ పేపర్లు, పి ఓ డైరీ, తదితర అంశాల పై అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ నిర్వహణకు సంబంధించి పిఓ లు, ఏపిఓ లుగా నియామకం కాబడ్డ అధికారులు అందరూ వారికి కేటాయించిన రెవిన్యూ డివిజన్ అధికారికి ఈ నెల 12 న రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని, పోలింగ్ సామగ్రిని అదే రోజున తీసుకుని వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్ కు సాయంత్రం కు చేరుకోవలసి ఉంటుందని తెలిపారు. శిక్షణ తరగతులలో పోలింగ్ నిర్వహణ కు సంబంధించి ఎటువంటి సందే హాలు ఉన్న పిఓ లు,ఎ పి ఓ లు నివృత్తి చేసుకోవాల న్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ నిర్వహణ ను సమర్థవంతంగా చేసేందుకు శిక్షణా తరగతులను నిర్వ హించడం జరుగు తున్నదని, హ్యాండ్ బుక్ లోని అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించ డం జరుగుతున్న దనన్నారు.ఈ శిక్షణా కార్య క్రమానికి ఏ ఆర్ ఓ మరియు డిఆర్ఓ ఎన్. రాజశేఖర్, జెడ్పి సిఈఓ ప్రభాకర్ రెడ్డి, చిత్తూరు, నగరి, పలమనేరు, కుప్పం ఆర్‌డిఓ లు రేణుకా, సృజన, శివయ్య,నోడల్ అధికారులు,పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివిధ సర్కిళ్ల పరిధిలోని పోలీసు స్టేషన్లన్లలో ఎస్పీ ఆకస్మిక తనిఖీలు

**విశాలాంధ్ర - కుప్పం:** చిత్తూరు జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి కుప్పం రూరల్ సర్కిల్, అర్బన్ పరిధిలోని రామకుప్పం, రాల్లబుదుగూరు, గుడుపల్లి, కుప్పం పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనికీ చేసి పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సర్కిల్ పరిధిలో తీసుకున్న చర్యలను సమీక్షించారు. బ్లాక్ స్పాట్స్ దగ్గర రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకున్న చర్యలను సమీక్షించారు. రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలనీ, డ్రంక్ అండ్ డ్రైవ్ , రోడ్డు భద్రతా నియమాలపై కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలి సూచించారు. హత్యలు, హత్యాయత్నాలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు తదితర కేసుల రికార్డ్స్ ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించి, నిందితులు అరెస్ట్ కాని కేసులలో నిందితులను త్వరగా అరెస్ట్ చేయాలని ఆదేశించారు. సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్ లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా పోలీస్ స్టేషన్ అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్య మైన కేసులు మరియు పాత గ్రేవ్ కేసులను సమీక్షించారు. స్టేషన్ లోని క్రైమ్ రికార్డ్స్ ను, కేసు డైరీ , రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్లో నమోదైన, కేసుల్లో వృత్తి నైపుణ్యత, సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి త్వరితగతిన విచారణ పూర్తి చేసి, నిర్దేశిత కాల వ్యవధిలో కోర్ట్ లో ఛార్జ్ షీట్ ఫైల్ చేసి, సమర్థవంతమైన ట్రయిల్ ద్వారా నిందితులకు కఠిన శిక్ష పడేలా చెయ్యాలని సూచించారు. సివిల్, భూ తగాదాలు, పాత గొడవల్లోని, నాటు సారా అమ్ముతున్నారని అనుమానం ఉన్న వ్యక్తులను గుర్తించి బైండోవర్ చెయ్యాలని సూచించారు. అదే విధంగా పోలీసు స్టేషన్ పరిధిలో గల స్కూల్స్ వద్ద , హెూటల్స్, లాడ్జిలు, లాంటి ప్రదేశాలలో నిఘా ఏర్పాటు చేయాలని, ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలని, అదే విధంగా రాత్రి మరియు పగల బీట్ల పని తీరును నిరంతర మానిటరింగ్ చేయాలని, అప్పుడు నేరాలు తగ్గుతాయని తెలిపారు. అదే విధంగా రౌడీ షీటర్ల కదలికలు మరియు కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, నేరాల అడ్డుకట్టకు నైట్ బీట్ వ్యవస్థను బలోపేతం చేయాలని, దొంగతనాలు, గర్ల్ మిస్సింగ్, కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, భూ వివాదాలు, పాత గొడవలు మొదలైన వాటిని లిస్ట్ అవుట్ చేసి ఎలాంటి నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల పోలీసులు ఇంటింటికి వెళ్లి మహిళలపై జరుగుతున్న నేరాలు, మ్యాట్రిమోనియల్ ఇష్యూస్ పై దృష్టి పెట్టాలి. అంతేకాకుండా సైబర్ నేరాలు, ముఖ్యంగా లోన్ యాప్ ల మోసాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ , ఫోక్సో నేరాలపై అవగాహన చేయాలి.అనంతరం స్టేషన్ సిబ్బంది మహిళా పోలీసులతో మాట్లాడుతూ వారి ఉద్యోగ భాద్యతలను వివరించి ప్రజలతో ఎలా మెలగాలి అనే దానిపై సూచిం చారు. పోలీసు స్టేషన్ సిబ్బందికి సంబంధించిన సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి డిపిఓ లో పెండింగ్ సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. వారి సమస్య లను పరిశీ లించి సత్వరమే పరిష్కారం చేస్తానని సిబ్బందికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలమనేర్ ఎస్.డిపీఓ ఎస్.సుధాకర్ రెడ్డి, ఎస్‌బి డీఎస్పీ శ్రీనివాస రెడ్డి, కుప్పం అర్బన్ సి.ఐ. శ్రీధర్, కుప్పం రూరల్ సి.ఐ. రియాజ్ అహ్మద్, ఎస్ఐలు, స్టేషన్ సిబ్బంది ఈ తనిఖీలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో డైట్ అధ్యాపకురాలి ప్రతిభ

**విశాలాంధ్ర-కార్వేటినగరం:** మధ్యప్రదేశ్ లోని భోపాల్ రవీంద్రనాథ్ ఠాగూరు యూనివర్శిటీ వారు నిర్వహించిన షోద్ శిఖర్ పేరుతో అంతర్జాతీతయ రీసెర్చ్ ప్రాజెక్టులో పాల్గొని ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో జిల్లా విద్యాశిక్షణా సంస్థ(డైట్) అధ్యాపకులు వరలక్ష్మి నిలవడం అభినందనీయమని డైట్ ప్రిన్సిపాల్ శ్రీరాం పురుషోత్తం అన్నారు. బుధవారం డైట్ కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందనీయ సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రవీంద్రనాథ్ ఠాగూరు యూనివర్శిటీలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ప్రాజెక్టు సింపోజియంలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కమీషన్వారిచే నియమించబడిన అధ్యాపకురాలు వరలక్ష్మితో పాటు ఛాత్రోపాధ్యాయులు ఎస్.సుస్మిత,జనని, ఎన్.హేమ కలసి కళాధారిత విద్యా విధానం పై వర్లి ఆర్ట్ ఒక పరిశోధన ప్రాజెక్టును ప్రదర్శించారని పేర్కొన్నారు. ఈ ప్రదర్శన అంతర్జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడంతో భోఫాల్ యూనివర్శిటీ వారు ప్లాటినం కేటగిరి కింద ప్రశంసా పత్రంతో పాటు రూ.15000 నగదు బహుమతిని అందించినట్లు తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి 60 ప్రాజక్టులు హాజరు కాగా వాటిలో ప్రథమ స్థానంలో మన కళాశాల నిలిచి జిల్లా డైట్ పేరు ప్రఖ్యాతలను అంతర్జాతీయ స్థాయిలో తెలియ జేసిన అధ్యాపకు రాలు, ఛాత్రోపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చెంగల్రాజు. సునితదేవి, నిర్మలాదేవి, భాస్కర్రెడ్డి, నాగరాజునాయక్, ప్రభాకర్రాజు, పలువురు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంటుకి మెరుగైన వైద్యం అందిస్తాం

### బోయకొండ ఆలయ చైర్మన్

**విశాలాంధ్ర-చౌడేపల్లె :** పుంగనూరు నియోజకవర్గం,చౌడేపల్లి మండలం శ్రీబోయకొండ గంగమ్మ తల్లి ఆలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న మణిని మంగళవారం రాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి గాయపరిచారు.దీంతో ఆయన మదనపల్లె జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ మరియు ఆలయ ఈవో చంద్రమౌళిలు బాధితుడు మణిని పరామర్శించి,త్వరగా కోలుకోవాలని ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు.అనంతరం చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ మరియు ఆలయ ఈవో చంద్రమౌళిలు మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో చర్చించి త్వరగా మెరుగైన వైద్యం అందించాలని కోరారు.వైద్య అధికారులు కూడా స్పందించి ఆరోగ్యం నిలకడగానే ఉందని,త్వరలో చేతికి సర్జరీ కూడా చేస్తామని చైర్మన్ మరియు ఈవోకి చెప్పడం జరిగింది.వీరి వెంట నాయకులు అగస్తీశ్వర స్వామి చైర్మన్ వెంకటరెడ్డి,రెడ్డప్ప,యుగంధర్,కుమార్ తదితరులు కూడా బాధితుడిని పరామర్శించిన వారిలో ఉన్నారు.

## పొత్తులపై మాట్లాడడం విడ్డూరం

### సీఎం వ్యాఖ్యలపై స్పందించిన మాజీ మంత్రి

**విశాలాంధ్ర-పలమనేరు:** వైనాట్ 175 అంటూ ఉత్తర ప్రకల్భాలు పలుకుతున్న సిఎం జగన్మోహన్ రెడ్డి ముందు తన పార్టీ ఎమ్మెల్యేలను కాపాడుకో వాలని సీఎం జగన్ మోహన్ రెడ్డికి మాజీ మంత్రి అమరనాథ రెడ్డిహితవు పలికారు. తెనాలి సభలో సీఎం చేసిన వ్యాఖ్యలపై స్పందించిన ఆయన బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను నమ్మించి అధికారం చేపట్టిన జగన్ రెడ్డి అరాచకాలు అక్రమాలకు ఆంధ్రప్రదేశ్ ను అడ్డాగా మార్చేశాడన్నారు. రాజకీయ పార్టీలన్నాక ప్రజా సంక్షేమం దృష్ట్యా పొత్తులు పెట్టుకోవడం సహజమని మహా భారతం నుంచే పొత్తులు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ధర్మం న్యాయం కోసం భావ సారూప్యం ఉన్న వారంతా కలసి జట్టు కట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. అంతెందుకు ఇందిరమ్మ ఎన్టీఆర్ ఎంజియర్ వైఎస్సార్ తదితర నేతలు సైతం పొత్తులు పెట్టుకున్నవారేనని గుర్తు చేశారు. వారికన్నా జగన్ రెడ్డి మించిన నేతేమి కాదని అభిప్రాయపడ్డారు. ఎన్నికలకు ఇతర పార్టీలతో కలసి వస్తమా లేక ఒంటరిగా వెళ్తామా అనేది మా అధినేత చంద్రబాబు చూసుకుం టారన్నారు. ముందు జగన్ రెడ్డి తన ఇంటిని సరిదిద్దుకోవాలని వైకాపాకు చెందిన 60 మంది ఎమ్మెల్యే లు 12 మంది ఎంపీ లు టచ్ లో ఉన్నారని కాబట్టి ఉత్తర ప్రగల్భాలు మాని తనతో ఉన్నవారు. ఊడిపోకుండా కాపాడుకోవాలని హితవు పలికారు. కనీసం పరదాలు లేకుండా జనంలోకి రాలేని నువ్వు సత్తాలు పొత్తులపై మాట్లాడ్డం విడ్డురంగా ఉందని ఎద్దేవా చేశారు. 40 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానం ఉన్న పార్టీ తెలుగుదేశమని పటిష్ట యంత్రాంగం కార్యకర్తలు టిడిపి సొంతం అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఇకనైనా ప్రతిపక్షం పై పడి ఏడవడం మాని ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని ప్రకటనలో ఆయన సూచించారు.

## కోడి పందాల స్థావరంపై పోలీసుల దాడులు

**విశాలాంధ్ర-పలమనేరు:** రూరల్‌మండల పరిధిలోని కొలమాసన పల్లి పంచాయతీ నందు గల మాధిగబండ అటవీప్రాంతంలో పట్టణ పలమనేరు అర్బన్ సి. ఐ.చంద్రశేఖర్ ఆదేశాలమేరకు ఎస్. ఐ.సుబ్బారెడ్డి కొడిపంద్యాల స్థావరంపై సిబ్బందితో కలసి దాడులు నిర్వహించారు. ఆ మేరకు 3.కోళ్లు.9.సెల్ ఫోన్లు నగదు5.900. రూపాయలతో పాటు 7 దిచక్ర వాహనాలు 13 మందిని అదుపులో తీసుకొని కేసునమోదు చేసి కోర్టుకు హాజరు పరచనున్నట్లు ఎస్. ఐ సుబ్బారెడ్డి తెలిపారు.

## శ్రీవారి భక్తులకు అన్నదానం

**విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:** పులిచెర్ల మండలం కల్లూరు లో కర్ణాటక రాష్ట్రం ములబాగిల్ లోని నగవార్ గ్రామ ప్రజలు తిరుమలకు కాలినడకని వెళ్తున్న భక్తులకు శాలివాహన కుమ్మరి సంక్షేమ కమిటీ సభ్యులు చీమలమర్రి గురుస్వామి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామికి పూజలు చేశారు. ప్రతి ఏటా తిరుమలకు కాలినడకన వెళ్లే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ ఉండడం ఆనవాయితీ. భక్తుల కోర్కెలు తీర్చే ఆరాధ్య దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి దీవెనలు అందరికీ అందాలన్నారు. ఈ కార్యక్రమంలో ద్రాక్షాయిని, హరిత, శంకర ,ప్రకాష్ యుగంధర్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో మరో కొత్త మండలం

**విశాలాంధ్ర- చిత్తూరు:** చిత్తూరు జిల్లాలో మరో కొత్త మండలం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. చిత్తూర్ అర్బన్ రూరల్ మండలాలు విభజిస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. విభజన సంబంధించి ప్రాథమిక నోటిఫికేషన్ లో ఏవైనా అభ్యంతరం ఉంటే తెలపాలని ప్రభుత్వం పేర్కొంది. ఈ నోటిఫికేషన్ ప్రకారం చిత్తూరు రూరల్ అర్బన్ గా రెండు మండలాలుగా ఏర్పడే అవకాశం ఉంది. దీంతో అదనంగా జిల్లాలో కొత్తగా ఒక మండలం ఏర్పాటు కానుంది. ఇందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే 30 రోజుల వ్యవధిలో జిల్లా కలెక్టర్ కు తెలిపాలని ప్రభుత్వం నోటిఫికేషన్‌లో పేర్కొంది. ప్రస్తుతం చిత్తూరు జిల్లా పరిధిలో 31 మండలాలు ఉండగా కొత్తగా ఏర్పాటు అయ్యేదానితో ఈ సంఖ్య 32 కు పెరగనున్నది.

## టిడిపి ఎంఎల్‌సి అభ్యర్థి శ్రీకాంత్ ను గెలిపించండి

**విశాలాంధ్ర-కార్వేటినగరం :** తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా టిడిపి అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ను మర్చి 13న జరిగే ఎన్నికలలో 1 గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని టిడిపి రాష్ట్ర పరిశీలకులు టి జయప్రకాష్ నారాయణ అన్నారు. ఈ సమావేశానికి పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మండలంలో 1467 ఓట్లు ఉండగా 10 రోజుల్లో వారిని కలిసి ఓట్లు వేయాలని కోరారు. మండలంలోని బూత్ కన్వీనర్లు, క్లస్టర్ కన్వీనర్లు, నాయకులు కలిసికట్టుగా పనిచేసే ఎమ్మెల్సీ శ్రీకాంత్ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ప్రతి 100 మందికి ఒకరిని నియమించి కలిసికట్టుగా విజయానికి పనిచేయాలన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. జీడి నెల్లూరు టిడిపి ఇన్చార్జి భీమినేని చిట్టిబాబు నాయుడు మాట్లాడుతూ మన అభ్యర్థి శ్రీకాంత్ కు 1 గుర్తు మొదట వేసి గెలిపించాలని కార్యకర్తలను కోరారు. మర్చి 13న జరిగే ఎన్నికలకు అందరూ కలిసికట్టుగా ఉండి గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజేంద్రారెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వరాజు,జీడి నెల్లూరు బీసీ సెల్ అధ్యక్షులు రవి యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్,టిడిపి నాయకులు దాము, రాధాకృష్ణ యాదవ్,తిరుమలనాద్ ,బీగాలరమేష్, వాసుదేవ రెడ్డి,చంద్రమౌలి రెడ్డి,కుమారస్వామి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

**విశాలాంధ్ర-పలమనేరు :**పట్టబద్రులు టీచర్స్ శాసనమండలి ఎన్నికలకు నంభందించి మున్సిపాలిటీపరిధిలోనీ గర్ల్స్ హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తాసీల్దారు కుప్పస్వా మి ఏం. పీడీఓ విద్యాసాగర్ ఎస్ఐ నాగరాజులు పరిశీలించారు.ఆ మేరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారని ఎన్నికలు స్వేచ్ఛాయుత ప్రశాంత వాతావరణంలో జరగడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మార్వో తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పూర్తిస్థాయి వసతులు ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ర్యాంపులు కరెంటు త్రాగునీరు టాయాలట్సు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తుకు మలుపు కావాలి:టిడిపి

**విశాలాంధ్ర-పలమనేరు:**ఈనెల 13వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఉపాధ్యాయ పట్టభద్రుల ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తుకు ఓ మలుపు కావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలమనేరు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు శీలం వెంకటేశ్వర రావ్ పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులతో పాటు యూనిట్ క్లస్టర్ ఇన్చార్జిలతో ఎమ్మెల్సీ ఎన్నికలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉన్నప్పటికీ ప్రతి ఓటర్ ను కలిసి రాష్ట్ర భవిష్యత్తుపై అవగాహన కల్పించాలన్నారు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఏమాత్రం నిర్లక్ష్యం వహించక తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. రానున్న సాధారణ ఎన్నికలకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్ గా భావించాలని ఎక్కడ ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి దాన్ని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ తెదేపా అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గెలుపుతో పాటు తెదేపా అభ్యర్థులందరి గెలుపు ఆవశ్యకమన్నారు. అనంతరం ఎన్నికల నిర్వహణకు సంబందించిన పలు అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిషోర్ గౌడ్, రంగనాథ్, ఆర్ బి సి కుట్టి,ఆనంద్,ఖాజా,చాంద్ బాషా, సుబ్రహ్మణ్యం గౌడ్, గిరిబాబు, నాగరాజ్, సుబ్రహ్మణ్యం శెట్టి,మదన్, శ్రీధర్,గిరి తదితరులు పాల్గొన్నారు.

# విశాలాంధ్ర తిరుపతి జిల్లా

## శనివారంలోగా పోలింగ్ మెటీరియల్ సిద్ధం చేస్తాం: కలెక్టర్

### పోలింగ్ బందోబస్తుకు 1601 మంది సివిల్ , ఆర్మ్ డ్ ఫోర్స్ నియామకం : ఎస్పీ

**విశాలాంధ్ర- తిరుపతి :** జిల్లాలో పోలింగ్ నిర్వహణకు అవసరమైన పోలింగ్ సామాగ్రి ఈ నెల 4 నాటికి సిద్ధం చేస్తున్నామని, పి.ఓ., ఎపిఓల శిక్షణ రెండవ విడత ఈ నెల 9న నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి వివరించారు. పోలింగ్ బందోబస్తు ఏర్పాట్లకు జిల్లా పోలీసులను 1136, ఆర్మ్ డ్ ఫోర్స్ 465 మంది అవసరముందని ఆ మేరకు కోరడం జరిగిందని జిల్లా ఎస్.పి. పరమేశ్వర్ రెడ్డి వివరించారు. బుధవారం మధ్యాహ్నం అమరావతి నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా ఎం.ఎల్.సి. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై ఎన్నికల జరుగుతున్న జిల్లాల కలెక్టర్ లతో , ఎస్.పి. లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా స్థానిక జిలా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్.పి. , నగరపాలక కమీషనర్ అనుపమా అంజలి, డి.ఆర్.ఓ. శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్.పి. లు కులశేఖర్, వెంకట రావు, ఆర్.డి.ఓ. లు రామారావు, కనకనరసారెడ్డి హాజరయ్యారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ ఓటర్ స్లిప్స్ ను మార్చి 8 నాటికి పంపిణీ పూర్తి చేసి అదే రోజు సాయంత్రం కల్లా లేదా మరుసటి దినం 9 న ఉదయం ఓటర్ స్లిప్స్ పంపిణీ చేసిన రసీదులు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయానికి పంపాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరుగకుండా పకడ్బందీగా అమలు చేయాలని, ఉల్లంఘనలు ఉంటే వాటిపై ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగస్తులు ఎవరు కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొన రాదని, ఎన్నికల ప్రచారం కొరకు పార్టీలు ప్రభుత్వ భవనాలు, సంస్థలు, సామాగ్రిని వినియోగించరాదని, అతిక్రమించిన వారి పై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ జిల్లాలో పోలింగ్ నిర్వహణపై వివరిస్తూ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి 62 పోలింగ్ కేంద్రాలు అనుబంధంగా 39 అక్సలరీ పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి 37 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని నేడు ఉదయం పోలింగ్ ప్రిసైడింగ్ అధికారులకు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ పూర్తి చేశామని ఈ నెల 9 న మరోమారు శిక్షణను ఇవ్వనున్నామని అన్నారు. 138 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి పిఓ., ఎపిఓల నియామకం 20 శాతం అదనంగా సిబ్బంది అందుబాటులో ఉండేలాగా చర్యలు చేపట్టామని తెలిపారు. 78 మంది మైక్రో అబ్జర్వర్లను నియమిస్తున్నామని, పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటుకు ఏజన్సీ నియామకం జరిగిందని, వీడియో రికార్డింగ్ చేపట్టనున్నామని వివరించారు. పోలింగ్ విధులు నిర్వహిస్తున్న వారికి పోస్టల్ బ్యాలెట్ అందించడానికి వివరాలను సిద్ధం చేశామని తెలిపారు. జిల్లా ఎస్పీ వివరిస్తూ పోలింగ్ రోజు బందోబస్తు ఏర్పాట్లకు సివిల్ ఫోర్స్ కు సంబంధించి నలుగురు అడిషనల్ ఎస్.పి.లు, ఎనిమిది మంది డి.ఎస్.పి. లు, 29 మంది సి.ఐ.లు, 62 మంది ఎస్.ఐ.లు, 202 ఎ.ఎస్.ఐ. లు/ స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, 692 మంది పోలీసులు, 138 మంది హెూం గార్డు నియామక ప్రణాళిక సిద్ధం చేశామని, ఆర్మ్ డ్ ఫోర్స్ 465 మంది అవసరమని కోరడం జరిగిందని వివరించారు. క్రిటికల్, హైపర్ క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద గత ఎన్నికల అనుభవాలను దృష్టి లో పెట్టుకుని బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టనున్నామని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎ.పి.ఐ.ఐ.సి. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, పోలీసు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## రఘురామ కృష్ణంరాజుకు ఎన్‌సీఆర్‌సీ ఆహ్వానం

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** దేశ రాజధాని ఢిల్లీలో ఈ నెల 15న జరుగనున్న ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ వేడుకలకు హాజరు కావాలని నరసాపురం పార్లమెంటు సభ్యులు రఘురామకృష్ణం రాజుకు ఆహ్వానం అందజేశారు. ఈ మేరకు దేశ రాజధాని ఢిల్లీలోని ఆయన స్వగృహంలో బుధవారం జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ జాతీయ అధ్యక్షులు నాగేశ్వరరావు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ దక్షిణ భారత దేశ ఇన్ ఛార్జి బాలకృష్ణ ఈ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఢిల్లీలో జరిగే సభకు రావాలని కోరారు. అదేవిధంగా అయన చేతుల మీదుగా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సభకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా రఘురామకృష్ణం రాజు మాట్లాడుతూ... ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ సభకు వీలైనంత వరకు హాజరవుతానని హామీ ఇచ్చారు. వినియోగదారుల హక్కుల కమిషను సేవలను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.

## వీధివిక్రయదారుల ప్రథమ మహాసభను జయప్రదం చేయండి

**విశాలాంధ్ర-తిరుపతి రూరల్:** తిరుపతి రూరల్ మండలం వెంకటపతి నగర్ పంచాయితీ జూ పార్క్ దారిలో గల వీధి విక్రయదారుల సంఘం ఆధ్వర్యంలో వీధివిక్రయిదారుల కార్మికుల ఫెడరేషన్ తిరుపతి జిల్లా ప్రథమ మహాసభ గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమం లో ఏఐటీయూసీ చంద్రగిరి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి హాజరైనారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 వీధి విక్రయదారుల చట్టం పార్లమెంటు ఆమోదించిందని అందులో ఉన్న విధంగా ప్రతి వీధి వర్తక వ్యాపారానికి గుర్తింపు కార్డు ఇవ్వాలని అందులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపారం చేసుకుంటున్న వీధివిక్రయిదాలకు ఆయా పంచాయతీలు గుర్తించి వారందరికీ వ్యాపారం చేసుకోవడానికి లైసెన్స్ మంజూరు చేయాలని వ్యాపారం చేసుకోవడానికి స్థలం చూపించాలన్నారు. ఈ సమస్యలన్నీ పరిష్కారం కోసం గురువారం గూడూరు పట్టణంలో జరిగే వీధివిక్రయ దారుల ఫెడరేషన్ తిరుపతి జిల్లా ప్రథమ మహాసభలకు పెద్ద ఎత్తున వీధి వర్తక వ్యాపారులు కదలి రావాలి అని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభలో అనేక సమస్యలపై చర్చించి పోరాట కార్యక్రమాలు రూపొందించు కోవడం జరుగుతుందని అలాగే నూతన కమిటీ ఏర్పాటు కూడా చేయడం జరుగుతుందని ఆయన అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ నాయకులు ముద్దుకృష్ణ. శ్రీనివాసులు, ఆది,విజయ్,ఉమా ప్రసాద్, శివకుమార్,కృష్ణారెడ్డి, వినాయక, ముత్తు వీధి వర్తక వ్యాపార సంఘం నాయకులు మురళి మరియు వీధి వర్తక వ్యాపారులు పాల్గొన్నారు.

## వరదరాజస్వామి ఆలయ జీర్ణోద్ధరణ పనులు ప్రారంభం

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వర ఆలయా నికి అనుబంధంగా శ్రీకాళహస్తిలో ఉన్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయ జీర్ణోద్ధరణ పనులు బుధవారం ప్రారంభించారు. ఇందులో భాగంగా పరివార దేవతలు, ధ్వజస్తంభం తొలగింపు పంచనామా చేశారు. పరివార దేవతలైన జయ విజయులు, ఆంజనేయ స్వామి, గరుత్మంతుడు విగ్రహాలను ధ్వజస్తంభం తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఈఈ మురళీధర్ రెడ్డి, డీఈ శ్రీనివాస్ రెడ్డి, ఏఈవో సతీష్ మాలిక్, లోకేష్ రెడ్డి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## సిలిండర్ పేలి ఐదుగురికి గాయాలు

### ఇద్దరి పరిస్థితి విషమం చెన్నై కి తరలింపు

**విశాలాంధ్ర - సూళ్లూరుపేట:** సూళ్లూరుపేట పట్టణం లోని మహాదేవయ్య నగర్ లో కాపురం ఉంటున్న ఉత్తరప్రదేశ్ కు చెందిన పానీపూరి వ్యాపారి బాహిద్ ఇంటి లో సిలిండర్ పేలిన దుర్ఘటనలో ఐదుగురు గాయపడటం జరిగింది, బాహిద్ ఇంటిలో పెద్ద సిలిండర్ నుండి చిన్న సిలిండర్ లోకి గ్యాస్ నింపుతుండగా సిలిండర్ పేలి ప్రమాదం జరిగింది, సిలిండర్ పేలడం తో ఇంటిలో అగ్నిప్రమాదం సంభవించింది దీనితో ఇంటిలో ఉన్న బాహిద్ తో పాటు అతని భార్య రూబీ,కొడుకు నౌషాద్, కుమార్తెలు నగ్మా,ఆష్మా గాయపడటం జరిగింది, పోలీసులు వీరిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిర్చ చేయించారు, వీరిలో తల్లి రూబీ కి కుమార్తె నగ్మా కు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిర్చ కోసం చెన్నై కి తరలించారు. వీలంతా ఉత్తప్రదేశ్‌లోని జాలోన్ జిల్లా పరిధి లో ఉన్న రెండర్ మండలం బరోలి గ్రామం కి చెందిన వారుగా పోలీసులు తెలిపారు.

## గూడూరుకు చేరిన ఎంఆర్పీఎస్ సంగ్రామ పాదయాత్ర

**విశాలాంధ్ర - గూడూరు :** ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీ తలపెట్టిన రెండో విడత మాదిగల సంగ్రామ పాదయాత్ర బుధవారం గూడూరుకు చేరుకుంది. పట్టణంలోని అరుంధతీయవాడలో ఉన్న మాతమ్మ దేవాలయంవద్ద అమరవీరులకు నాయకులు ఘన నివాళి అర్పించారు. అనంతరం పట్టణంలో పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ అధికారంలోకి రాగానే రిజర్వేషన్ల వర్గీకరణ చేపడుతామని బీజేపీ ప్రభుత్వం ప్రకటించినా నేటికీ అమలుచేయలేదన్నారు. రిజర్వేషన్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేశాయన్నారు. ఈనెల 15వ తేదీన రాజధాని ముట్టడి కార్యక్రమాన్ని తలపెట్టామన్నారు. ఈ నెల 15వ తేదీన రాజధాని ముట్టడి కార్యక్రమాన్ని తలపెట్టామని, సంగ్రామ పాదయాత్రలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పందిటి అంబేద్కర్ మాదిగ, కోలగట్ల రమేష్ మాదిగ, మందా పెంచలయ్య, వంగపూరి పెంచలయ్య, సిసింద్రీ, గోవిందు శ్రీనివాసులు, మస్తాన్, వినోద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అరాచక పాలనకు అడ్డుకట్ట వేయాలి:సోమిరెడ్డి

**విశాలాంధ్ర - గూడూరు :** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి ఎక్కువైపోయిందని, లిక్కర్ సిలికా మాఫియాను ప్రోత్సహిస్తున్నారని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు వైసీపీ అరాచక పాలనకు బుద్ధి చెబుతూ టిడిపి అభ్యర్థి శ్రీకాంత్ ను గెలిపించాలని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పిలుపు నిచ్చారు. గూడూరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలపై మండల నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సోమిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. లిక్కర్, సిలికా మాఫియాతో ప్రభుత్వం కలిసి వాటాలు పంచుకుంటుందని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు వస్తే కరువు వస్తుందని అపహాస్యం చేస్తున్నారని, మరి జగన్ మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత కరోనా వచ్చిందా అని ప్రశ్నించారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడీపీ అభ్యర్థిగా మంచి వ్యక్తి శ్రీకాంత్ పోటి చేస్తున్నాడని పట్టభద్రులు వైసిపి అరాచక పాలనకు బుద్ధి చెబుతూ టిడీపీ అభ్యర్థిని గెలిపించి ప్రభుత్వానికి హెచ్చరిక చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని మండలాలు, గ్రామాల్లో నాయకులు ఎంతో ఉత్సాహంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఉన్నారని, రాబోయే పది రోజులు కూడా కష్టపడి పనిచేసి టిడిపి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో నాయకులు సత్య, ఆనందరావు, శీలం కిరణ్ కుమార్ బాస్కర్ రెడ్డి, బిల్లు చెంచురామయ్య, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వరరాజు మట్టం శ్రావణి, గుండాల లీలావతి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీనిసందర్శించిన అరుణాచల్ ప్రదేశ్ 'ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్' విద్యార్థులు

**విశాలాంధ్ర- సత్యవేడు:** కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ చొరవతో 'ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్'యువసంఘంకార్యక్రమంలో భాగంగా అరుణాచల్ ప్రదేశ్ కుచెందిన ఎన్ఐటి, ఇతర విద్యాసంస్థల నుంచి 28 మంది విద్యార్థులు, అధ్యాపకులు బుధవారం శ్రీసిటీని సందర్శించారు. ఐదు రోజుల ఆంధ్రప్రదేశ్‌పర్యటనలో భాగంగా చివరి రోజు ఇక్కడకు వచ్చిన విద్యార్థులకుశ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వారికి సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ పారిశ్రామిక ప్రగతి, ప్రత్యేకతలను వివరించారు.విద్యార్థులతో ముఖాముఖి చర్చల్లోపాల్గొన్న ఆయన,దేశ సమైక్యతను చాటిచెబుతూదేశంలోని విభిన్న ప్రాంతాలు, సంస్కృతులు,సాంప్రదాయాలనువిద్యార్థులకు పరిచయం చేసే ఈ కార్యక్రమానికి శ్రీసిటీనిఎంపిక చేయడం తాము గౌరవప్రదంగా భావిస్తున్నాంఅన్నారు.ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ స్ఫూర్తికి శ్రీసిటీ చక్కని ఉదాహరణగాఅభివర్ణించారు.భారత్ తో సహా 28 దేశాలకు చెందిన పరిశ్రమలు ఏర్పాటుతోదేశ విదేశాలకు చెందిన ప్రజలు ప్రశాంత జీవనం సాగిస్తున్న ఈ ప్రాంతం వివిధ భాషలు సంస్కృతులకు నిలయంగా మారిందన్నారు. భవిష్యత్తులో దేశంలో విభిన్న ప్రాంతాలలోఉద్యోగాలు, వ్యాపారాలు నిర్వహించేందుకు విద్యార్థులకు ఈ కార్యక్రమం అత్యంత ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ముఖాముఖిలో ఎంతో ఆసక్తితో శ్రీసిటీ గురించి పలు అంశాలను తెలుసుకున్న విద్యార్థులు, అనంతరం శ్రీసిటీ పరిసరాలను తిలకించారు. ఎన్ హెచ్ కె స్ప్రింగ్స్, ఎంఎండి హెవీ మెషిన్స్, హంటర్ డగ్లస్‌పరిశ్రమలను సందర్శించి, అక్కడ ఉత్పత్తులు, పని వాతావర ణాన్ని పరిశీలించారు.ప్రపంచ శ్రేణి సదుపాయాలు, 200 కు పైగా పరిశ్రమలు, చక్కని వాతావరణం తమనెంతగానో ఆకట్టుకుందని ఈ సందర్భంగా విద్యార్థులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తమ అధ్యయనానికి, భవిష్యత్ ప్రణాళికలకు ఈ పర్యటన ఎంతో ఉపయోగకరమన్న వారు తమకు ఆతిధ్యమిచ్చిన శ్రీసిటీ యాజమా న్యానికి కృతజ్ఞతలు తెలిపారు.కాగా, "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" అనేది భారత ప్రభుత్వంచే ప్రారంభించబడిన నూతన పథకం. దేశంలోని వివిధ ప్రాంతాలలోఉన్న సాంస్కృతిక సంబంధాల ద్వారా ఐక్యతను పెంపొందించడం వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల మధ్య సంబంధాలన ఎమెరుగుపరచడం ఈ పథకం లక్ష్యం. ఇందులో అంతర్భాగమైన యువసంఘంకార్యక్రమం ద్వారా దేశంలోని ఉన్నత విద్యాసంస్థల విద్యార్థులను ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి పంపి ఆయా ప్రాంతాలలోపర్యాటకం, సంప్రదాయాలు, సుస్థిర అభివృద్ధి, టెక్నాలజీ, ప్రజల మధ్య అనుసంధానంవంటి ఐదు ప్రధాన అంశాలలో అవగాహన కల్పిస్తారు. పరిశ్రమలు, పలు ప్రముఖ సంస్థల ప్రతి నిధులతో ముఖాముఖి నిర్వహించి వారిని ఉత్తేజితులను చేస్తారు. ఆంధ్రప్రదేశ్ నుంచి తిరుపతి ఐఐటీని ఈ కార్యక్రమానికి నోడెల్ ఇన్స్టిట్యూట్ గా గుర్తించారు.

ప్రైవేటు విద్యాసంస్థలు, ఉపాధ్యాయుల కష్టాలు పరిష్కరించాలంటే..

## ఎమ్మెల్సీ అభ్యర్థి చంద్రశేఖర్‌రెడ్డిని గెలిపించండి

### ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే

**విశాలాంధ్ర - శ్రీకాళహస్తి :** ప్రవేట్ విద్యా సంస్థలకు, ఉపాధ్యాయుల కష్టాలను పరిష్కరించాలంటే, ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలుపొందించాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కోరారు. శ్రీకాళహస్తిలో ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యం, ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశంను వాసవికళ్యాణ మండపంలో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సి అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొని, టీచర్ల ఎమ్మెల్సీ కల్పనారెడ్డిని, ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని కలంకారి కండువాతో సత్కరించి శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రవేట్ విద్యా సంస్థలకు, ఉపాధ్యాయుల కష్టాలను పరిష్కరించాలంటే ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలుపొందించాలని కోరారు. అలాగే ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్స్, కాలేజ్ యాజమాన్యులు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, సుబ్బరామిరెడ్డి, ఢిల్లీ బాబు, ప్రవీణ్ కుమార్, రవి నాయుడు, చంద్రశేఖర్,సాగర్, శ్రీకాంత్ శర్మ, రవీంద్ర ప్రసాద్, శివ కుమార్, మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

## సిడిపిఓగా బాధ్యతలు చేపట్టిన మునికుమారి

**విశాలాంధ్ర-కోట:** కోట అంగన్వాడి ప్రాజెక్టు సిడిపిఓ గా ఎస్.మునికుమారి బుధవారం బాధ్యతలు చేపట్టారు. సూళ్లూరుపేటలో ఇన్చార్జి సిడిపివోగా పనిచేస్తున్న మునికుమారి పదోన్నతి పై ఇక్కడ సిడిపిఓగా బాధ్యతలు చేపట్టారు అలాగే ఇక్కడ ఇంచార్జి సిడిపిఓ గా పనిచేస్తున్న జ్యోతి కోవూరు అంగన్వాడి ప్రాజెక్టుకు సిడిపివోగా బదిలీ అయ్యారు.

## జీవితాంతం జగనన్నకు ఋణపడి ఉంటాం

**విశాలాంధ్ర-ఏర్పేడు:** ఏర్పేడు మండలం యం డి పుత్తూరు గ్రామ హరిజనవాడకు చెందిన పెరుగు గురవయ్యకు సర్పంచ్ మోహన ప్రియ నూతనంగా డయాలసిస్ పెన్షన్ అందచేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇటీవల కిడ్నీ వ్యాధికి గురై అన్నిరకాల చికిత్సలను ఆరోగ్యశ్రీ ద్వారా చేయించుకొన్నాడు. తదుపరి అతనికి నిరంతరం డయాలసిస్ చేయించుకోవాలని వైద్యులు నిర్ధారించారు.నిరుపేద అయిన గురవయ్య రోజూ కూలికెలితే గాని పూటగడవని పరిస్థితి. ఈ పరిస్థితుల్లో కుటుంబ భారం ఎలాగని దిగులు చెందుతున్న తరుణంలో శ్రీకాళహస్తిశాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి ఆశీస్సులతో ముఖ్యమంత్రి జగనన్న దీవెనలతో గురవయ్య డయాలసిస్ పెన్షన్‌కు అర్హత పొంది ఈ నెల మొదటి పెన్షన్ అందుకున్నారని తెలియచేసారు. ఈ సందర్భంగా గురవయ్యను మాట్లాడించగా నిరుపేదలను జగనన్నకు జీవితాంతం ఋణపడిఉంటామని ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి,షఫీవుల్లా వెల్ఫేర్ అసిస్టెంట్ విష్ణుప్రియ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వినోద్,వాలంటీర్ ప్రియాంక పాల్గొన్నారు.

## పరిష్కారమైన నిషేధిత జాబితా (22 ఎ) ప్రక్రియ

**విశాలాంధ్ర -తిరుపతి :** ప్రజలకు మాట ఇచ్చిన విధంగా తిరుపతి లోని కొన్ని ప్రాంతాల భూముల రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితా నిలుపుదల చేసే ప్రక్రియ మరింత వేగవంతమైంది. ఈ ప్రక్రియలో భాగంగా ఎండోమెంట్ కమీషనర్ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా టిటిడి ఇచ్చిన నిషేధిత జాబితాను వెంటనే నిలుపుదల చెయ్యమని కోరుతూ ఐజీ రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ వారికి లేఖ రాయడం జరిగింది అని, అలాగే ఐజికూడా సంబంధిత రిజిస్ట్రేషన్ అధికారులకు మైయిల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయమని ఆదేశాలు జారీ చేశారు అని భూమన కరుణాకరరెడ్డి తెలియజేశారు. ఇప్పటి నుంచి ఎటువంటి ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలియజేశారు.

## 'యువగళం' పాదయాత్రలో తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి

**విశాలాంధ్ర- శ్రీకాళహస్తి:** తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు కార్యదర్శి, కాపుగున్నేరి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి బుధవారం చంద్రగిరి నియోజకవర్గం నేంద్ర గుంట వద్ద జరుగుతున్న 'యువగళం' పాదయాత్రలో పాల్గొ న్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర ప్రస్తుతం తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో జరుగుతున్న సంగతి తెలిసిందే. తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జరిగిన యువగళం పాదయాత్రలో నాలుగు రోజుల పాటు పాల్గొన్నారు. అంతకుమునుపు నగరి, సత్యవేడు నియోజవర్గాల్లో జరిగిన పాదయాత్రకు కూడా హాజరయ్యారు. ప్రస్తుతం చంద్రగిరి నియోజకవర్గంలో జరుగుతున్న పాదయాత్రలో నారా లోకేష్ వెంట నడుస్తూ శెభాష్ అనిపించుకుంటున్నారు.

సైన్సు ఒలంపియాడ్ లో

## ది స్కూల్ విద్యార్థులకు బంగారు పతకాలు

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** జాతీయ స్థాయిలో ఇటీవల నిర్వహించిన సైన్సు ఒలంపియాడ్ పరీక్షల్లో శ్రీకాళహస్తి పట్టణంలోని ది స్కూల్ విద్యార్థులు పలువురికి బంగారు పతకాలు లభించాయి. ఈ పతకాలను బుధవారం పాఠశాల కరస్పాండెంటు జనార్ధనరావు జె పవార్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యలో పట్టు సాధించాలంటే సైన్సు పాఠ్యాంశాలలో విద్యార్థులకు అత్యుత్తమ తర్ఫీదు ఇవ్వడం తోనే సాధ్యమన్నారు. ఈ ఏడాది తమ పాఠశాల నుంచి 6,7,8,9 విద్యార్థులు అధిక సంఖ్యలో సైన్స్ ఒలంపియాడ్ పోటీ పరీక్షలకు హాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. విశాల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి- చెన్నై బస్సు ఛార్జీలు తగ్గింపు

**విశాలాంధ్ర-తొట్టంబేడు:** శ్రీకాళహస్తి నుంచి చైన్నై వెళ్లే ప్రయాణీకులకు బస్సు ఛార్జీలు తగ్గిస్తున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజరు రాజవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకాళహస్తి నుంచి చెన్నై వెళ్లడానికి గతంలో ఎక్స్ ప్రెస్ సర్వీసులో రూ.155లు ఉండేదని ఇకపై రూ.135లు మాత్రమే వసూలు చేస్తామన్నారు. అదేవిధంగా అల్ట్రా డీలక్స్ లో గతంలో రూ.185లు ఉండేదని ఇకపై రూ.165లు మాత్రమే వసూలు చేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణీకులు వినియోగించుకోవాలని రాజవర్ధన్ రెడ్డి కోరారు.

## ముక్కంటి హుండీ ఆదాయం రూ.1.37కోట్లు

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వర ఆలయ హుండీ ఆదాయం రూ.1,37,29,296లు వచ్చింది. ఆలయ కార్యనిర్వహణా ధికారి కేవీ సాగర్ బాబు పర్యవేక్షణలో బుధవారం హుండీ ఆదాయం లెక్కించారు. ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద ఉన్న హుండీల ద్వారా పై ఆదాయంతో పాటు 116.8గ్రాములు బంగారం, 334.9కిలోల వెండి, 89 నోట్లు విదేశీ నగదు వచ్చింది. ఈ ఆదాయం గత నెల 8వ తేదీ నుంచి వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## కాళంపల్లిలో ఘనంగా మహాకుంభాభిషేకం

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి రూరల్:** శ్రీకాళహస్తి మండలం కాళంపల్లి శ్రీరామమందిరంలో టీటీడీ వారి సహకారంతో బుధవారం మహాకుంభాభిషేక వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తదుపరి సీతా రాముల కళ్యాణ మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా శ్రీరామ భజనలు చేస్తూ గ్రామోత్సవం నిర్వహించారు. హిందూ ధర్మ ప్రచార మండలి సభ్యులు పోతుల రాజకుమార్ టీటీడీ రక్షా కంకణాలు, మాంగల్య దారాలు, స్వామి వారి భక్తి పుస్తకములు, అమ్మవారి రక్షా కుంకుమ పంపిణీ చేశారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

## సిమెంటు బెంచీల వితరణ

**విశాలాంధ్ర - గూడూరు :** ప్రగతి సేవా సంస్థ ఆధ్వ ర్యంలో బుధవారం గూడూరులోని ఇందిరమ్మ కాలనీలో సాయి బాబా గుడి వద్ద, మహాలక్ష్మమ్మ గుడి వద్ద రెండు సిమెంట్ బెంచ్ లను కడివేటి మల్లికార్జున సహాయ సహకారాలతో బహూకరించారు. అదేవిధంగా గూడూరులోని సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో భయ్యా మోహన్ పుట్టినరోజు సంధర్భంగా వారి కుటుంబ సభ్యులు బయ్యా చరణ్, బయ్యా రాము, బయ్యా నిర్మల, గుర్రం సృజన సహకారంతో మంచి రుచికరమైన భోజ నాలను అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కడివేటి చంద్ర శేఖర్, ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, వాచ్ షాప్ రాము, కోట వెంకటేశ్వర్లు, వెంకట కృష్ణ కుమార్ నాయుడు, సీవీఆర్ న్యూస్ సతీష్ కుమార్, నిర్వాహకురాలు కల్యాణి తదితరులు పాల్గొన్నారు.